https://teluguislam.net



# ఖుర్‌ఆన్ మరియు ప్రామాణికమ్మైన హదీసులే రుజు మార్గం

ఇస్లామీయ ధర్మ అనుసరణ విషయంలో అల్లాహ్ ఆదేశాలను మరియు ప్రవక్త ముహమ్మద్(సల్లల్లాహు అలైహి వ సల్లం) నిజమ్మైన హదీసులను, సున్నతుల ను మాత్రమే అనుసరించవలెను. వాటిని తప్ప ఇతరుల ఆజ్ఞలను లేక వారి విధేయతను ధర్మంగా పాటిస్తే, వారి ధర్మం అల్లాహ్ వద్ద ఆమోదించబడదు.

ఎందుకంటే? ప్రవక్త ముహమ్మద్(సల్లల్లాహు అలైహి వ సల్లం) ఇస్లాం ధర్మానికి చెందిన ఏ ఒక్క విషయాన్ని వదలిపెట్టకుండా పరిపూర్ణ ధర్మ జ్ఞానాన్ని ప్రజలకు అందించారు. ఆ విషయాన్నే అల్లాహ్ ఖుర్‌ఆన్ గ్రంథంలో ఇలా తెలియజేశాడు:

**''ఈ నాడు నేను మీ ధర్మాన్ని మీ కొరకు పరిపూర్ణం చేసాను. మీపై నా అనుగ్రహాన్ని పూర్తి చేశాను మీ కొరకు ఇస్లాంను మీ ధర్మంగా అంగీకరించాను.''** (అల్ మాయిదా:3).

ఇస్లాం ధర్మం పరిపూర్ణమ్మైనది. దీనిలో ఎటువంటి హెచ్చుతగ్గులు చేయ కూడదు. మరియు ఇస్లామేతర ధర్మాలను అనుసరించకూడదు. అల్లాహ్ ఆజ్ఞల మరియు ప్రవక్త ముహమ్మద్(సల్లల్లాహు అలైహి వ సల్లం) జీవన విధానాన్ని మాత్రమే అనుసరించవలెను. కనుక అల్లాహ్ ఇలా తెలియజేశాడు:

﴿ وَمَن يَبْتَغِ غَيْرَ ٱلْإِسْلَـٰمِ دِينًا فَلَن يُقْبَلَ مِنْهُ وَهُوَ فِى ٱلْـَٔاخِرَةِ مِنَ ٱلْخَـٰسِرِينَ ﴿٨٥﴾ ﴾
آل عمران: ٨٥

https://teluguislam.net



**''మరియు ఎవడైనా అల్లాహ్‌కు విధేయత (ఇస్లాం) తప్ప ఇతర ధర్మాన్ని అవలంభించగోరితే అది ఏ మాత్రమూ స్వీకరించబడదు మరియు అతడు పరలోకంలో నష్టపోయేవారిలో చేరుతాడు.''** (ఆల ఇమ్రాన్:85).

హజ్రత్ జాబిర్ (రదియల్లాహు అన్హు) ఉల్లేఖనం; ప్రవక్త ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వ సల్లం) ఇలా తెలియ జేసారు:

**وَالَّذِى نَفْسُ مُحَمَّدٍ بِيَدِهِ لَوْ بَدَا لَكُمْ مُوسَى فَاتَّبَعْتُمُوهُ وَتَرَكْتُمُونِى لَضَلَلْتُمْ عَنْ سَوَاءِ السَّبِيلِ، وَلَوْ كَانَ حَيًّا وَأَدْرَكَ نُبُوَّتِى لاَتَّبَعَنِى** (سنن دارمي:484/1)

**''ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వ సల్లం) ప్రాణం ఎవరి చేతిలో ఉందో ఆ శక్తివంతుని సాక్షి! మూసా (అలైహిస్సలామ్) మీ ముందు ప్రత్యక్షమయి నట్లయితే, మీరు నన్ను వదలి ఆయన్ని అనుసరిస్తే, మీరు నిస్సందేహంగా రుజుమార్గం నుండి తప్పి పోతారు. ఒక వేళ మూసా (అలైహిస్సలామ్) బ్రతికి ఉండి నా దైవదౌత్య కాలం ఆయనకు ప్రాప్తమయిఉన్నట్లయితే ఆయన నన్ను అనుసరించేవారు.''** (దారిమి:1/484)

**(మరోక హదీసులో)** ''ఆయన కూడా నన్ను అనుసరించడం తప్ప వేరే మార్గం లేక పోయేది'' అని ఉంది. (ముస్నద్ అహ్మద్:14623).

హజ్రత్ ఈసా(అలైహిస్సలాం)వస్తే, ఆయన కూడా ప్రవక్త ముహమ్మద్(సల్లల్లాహు అలైహి వ సల్లం) షరీయత్ ప్రకారము పరిపాలన చేస్తారు. ఆయన కూడా ముహమ్మద్(సల్లల్లాహు అలైహి వ సల్లం) విధేయతను పాటిస్తారు, క్రొత్త ధర్మాన్ని స్థాపించరు. ఎందుకంటే? ఇస్లాం ధర్మం మహా ప్రవక్త ముహమ్మద్(స) వారిపై పరిపూర్ణం గావించబడింది. ఇదే ప్రళయం వరకు ఉంటుంది.

ప్రవక్త ఈసా(అలైహిస్సలాం) ముహమ్మద్(సల్లల్లాహు అలైహి వ సల్లం) సంఘము (ఉమ్మత్)నకు చెందిన ఒక ఖలీఫా(రాజు)గా మాత్రమే వస్తారు.

https://teluguislam.net



ఎందుకంటే? ముహమ్మద్(సల్లల్లాహు అలైహి వ సల్లం) చిట్టచివరి ప్రవక్త, ఆయన తరువాత ఏ ప్రవక్త రాడు.

హ్జ్రత్ అబూ హురైరా (రదియల్లాహు అన్హు) కథనం ప్రవక్త ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వ సల్లం) ఇలా ప్రవచించారు: **''అప్పుడు మీ పరిస్థితి ఎలా ఉంటుంది! మీ దగ్గరకు మర్యం కుమారుడు వచ్చినప్పుడు, ఆయన మీ కొరకై ఖలీఫాగా నియుక్తులవుతారు.''** (బుఖారీ: 3193, ముస్లిం:222).

ఇబ్ను అబూ జీబ్(రహ్మతుల్లాహి అలైహి) గారు: ''మీ కొరకై ఖలీఫాగా నియుక్తులవుతారు'' అంటే అర్థం తెలుసా? అని వలీద్ బిన్ ముస్లిం (రహ్మతుల్లాహి అలైహి) గారిని ప్రశ్నించారు: ఆయన నాకు తెలియజేయండి అని అన్నారు. తరువాత ఇబ్ను అబూ జీబ్ (రహ్మతుల్లాహి అలైహి) ఇలా ఆయనకు వ్యాఖ్యానించారు: **''ఖుర్ఆన్ గ్రంథం ద్వారా మరియు ప్రవక్త ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వ సల్లం) సున్నతులకు (ఆచారములకు, ఆదేశములకు) అనుగుణంగా పరిపాలన చేయడము''** అని అన్నారు.

(ముస్లిం, కితాబుల్ ఈమాన్, షర్హున్ నవవీ: 2/193).

అందుకనే అల్లాహ్ ఇలా తెలియజేశాడు:

**﴿ وَمَآ ءَاتَىٰكُمُ ٱلرَّسُولُ فَخُذُوهُ وَمَا نَهَىٰكُمْ عَنْهُ فَٱنتَهُوا۟ ۚ وَٱتَّقُوا۟ ٱللَّهَ ۖ إِنَّ ٱللَّهَ شَدِيدُ ٱلْعِقَابِ ﴾**

**''దైవ ప్రవక్త మీకు దేనిని ఇస్తారో దాన్ని తీసుకోండి, మరియు ఆయన మిమ్మల్ని దేన్నుండి నిరోధిస్తారో దాని జోలికి పోకండి. అల్లాహ్‌కు భయపడండి, అల్లాహ్ కఠినంగా శిక్షించేవాడు''**(అల్ హష్ర్: 7).

మరోచోట అల్లాహ్ ఇలా తెలియజేశాడు:

**﴿ وَمَا كَانَ لِمُؤْمِنٍ وَلَا مُؤْمِنَةٍ إِذَا قَضَى ٱللَّهُ وَرَسُولُهُۥٓ أَمْرًا أَن يَكُونَ لَهُمُ ٱلْخِيَرَةُ مِنْ أَمْرِهِمْ ۗ وَمَن يَعْصِ ٱللَّهَ وَرَسُولَهُۥ فَقَدْ ضَلَّ ضَلَـٰلًا مُّبِينًا ﴿٣٦﴾ ﴾ الأحزاب: ٣٦**

https://teluguislam.net



**‘‘అల్లాహ్ మరియు ఆయన ప్రవక్త, ఏ వ్యవహారంలోనైనా ఒక తీర్పు ఇచ్చిన తరువాత దాని గురించి విశ్వాసులుగా ఉన్న ఏ స్త్రీ పురుషునికి ఆ తీర్పులో స్వయంగా వేరే నిర్ణయాలు తీసుకునే అధికారం లేదు. ఎవరైనా అల్లాహ్‌కు మరియు ఆయన ప్రవక్తకు అవిధేయతను పాటిస్తే వారు స్పష్టమైన మార్గభ్రష్టత్వంలో పడిపోతారు’’** (అల్ అహ్‌జాబ్:36).

ఖుర్ఆన్ మరియు నిజమైన సున్నతుల (ప్రవక్త సాంప్రదాయం) ప్రకారం మన ఆరాధన విధానం ఉంటే, అదే రుజుమార్గం. వాటిని అనుసరించిన వారు రుజుమార్గాన్ని తప్పిపోయే అవకాశమే లేదు. కనుక అల్లాహ్ ఇలా తెలియజేశాడు:

**﴿ وَأَنَّ هَٰذَا صِرَٰطِي مُسْتَقِيمًا فَٱتَّبِعُوهُ ۖ وَلَا تَتَّبِعُوا۟ ٱلسُّبُلَ فَتَفَرَّقَ بِكُمْ عَن سَبِيلِهِۦ ۚ ذَٰلِكُمْ وَصَّىٰكُم بِهِۦ لَعَلَّكُمْ تَتَّقُونَ ﴿١٥٣﴾ ﴾ الأنعام: ١٥٣**

**‘‘మరియు నిశ్చయంగా, ఇదే నా రుజుమార్గం, కనుక మీరు దినినే అనుసరించండి. ఇతరత్రా మార్గాలను అనుసరించకండి. అవి మిమ్మల్ని అల్లాహ్ మార్గం నుండి వేరు పరుస్తాయి.’’** (సూరతుల్ అన్ఆమ్:153)

**‘రుజుమార్గం’** అన్నది ఒక్కటే. దాన్ని దైవ మార్గం అనండి, ఖుర్ఆన్ మార్గం అనండి, దైవప్రవక్త ముహమ్మద్(సల్లల్లాహు అలైహి వ సల్లం) మార్గం అనండి – ఎలా అనుకున్నా అది మాత్రం ఒకే మార్గం, సరళ మార్గం, సాఫల్య మార్గం– అదే రుజుమార్గం. అనేకం కావు. కనుక ఒకే మార్గంపై నడవాలి. అనేక మార్గాలపై నడవకూడదు. ఇదే ముస్లిం సమాజ ఐక్యతకు, ఏకత్వానికి ఆయుఃపట్టు. ఈ దారిలో నుంచి పెడదారులు తీసినందువల్ల ముస్లిం సమాజం వర్గాలుగా ముఠాలుగా చీలి, చెల్లాచెదురయి పోయింది. మరి

https://teluguislam.net



చూడబోతే **''ఇతర మార్గాలపై పోకండి, అవి మిమ్మల్ని దైవమార్గం నుండి వేరుపరుస్తాయి''** అని ముస్లిం సమాజానికి ముందే తాకీదు చేయటం జరిగింది. వేరొకచోట అల్లాహ్ ఏమని ఆదేశించాడంటే; **''మీరు ధర్మాన్ని స్థాపించండి. అందులో చీలికను తేకండి.''** (సూరె షూరా:13).

అంటే విభేదానికి, చీలికకు ధర్మంలో ఎంత మాత్రం అనుమతి లేదు.

ఈ విషయాన్నే మహా ప్రవక్త ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వ సల్లం) చాలా స్పష్టంగా నేలపై తన చేత్తో ఒక గీతగీసి **''ఇది అల్లాహ్ రుజుమార్గం''** అని పలికారు. ఆ గీత ఇరుప్రక్కలా మరి కొన్ని గీతలు గీసి **''ఇవి (వంకర టింకర) దారులు. వీటిపై షైతాన్ పొంచి ఉన్నాడు. వాడు ఈ దారులపైకి మనుషుల్ని పిలుస్తూ ఉన్నాడు''** అని అప్రమత్తం చేశారు. తరువాత ఆయన(సల్లల్లాహు అలైహి వ సల్లం) ఇదే నా రుజుమార్గం..... అనే ఖుర్‌ఆన్ వచనాన్ని పారాయణం చేసారు. (ముస్నదె అహ్మద్–సంపుటి:1; పేజి435, 465) (తఫ్సీర్ అహ్సనుల్ బయాన్ తెలుగు: పేజి;648).

ఖుర్‌ఆన్ మరియు ప్రామాణికమైన హదీసు వెలుగులో వచ్చిన ఆజ్ఞలన్నీ, విధానాలన్నీ సంపూర్ణమైన ఇస్లాం ధర్మానికి చెందినవి. **మిగతా విషయాలన్నీ ఇస్లాం ధర్మానికి సంబంధించినవి కావు. వాటినే ఇస్లామీయ పరిభాషలో 'బిద్అత్' అంటారు.** వాటి గురించి ప్రవక్త ముహమ్మద్(సల్లల్లాహు అలైహి వ సల్లం) ఇలా హెచ్చరించారు:

**إِنَّ أَصْدَقَ الْحَدِيثِ كِتَابُ اللَّهِ وَأَحْسَنَ الْهَدْيِ هَدْيُ مُحَمَّدٍ وَشَرُّ الْأُمُورِ مُحْدَثَاتُهَا وَكُلُّ مُحْدَثَةٍ بِدْعَةٌ وَكُلُّ بِدْعَةٍ ضَلَالَةٌ وَكُلُّ ضَلَالَةٍ فِي النَّارِ (صحيح إبن خزيمة:433/6)**

**''వాక్యాలలో అన్నిటికంటే సత్యమైన వాక్యం అల్లాహ్ గ్రంథం(ఖుర్‌ఆన్). మరియు మార్గాలన్నిటిలోకి అతి ఉత్తమమైన మార్గం ప్రవక్త ముహమ్మద్** (సల్లల్లాహు అలైహి వ సల్లం) **మార్గం. మరియు ఆచారాలలో అతి చెడు ఆచారం**

https://teluguislam.net



**క్రొత్త ఆచారాలు మరియు ప్రతి క్రొత్త ఆచారం బిద్అత్, ప్రతి బిద్అత్ మార్గవిహీనమైనది. మరియు ప్రతి మార్గవిహీనత నరకానికి తీసుకు వెళ్ళుతోంది........** (ఇబ్ను ఖుజైమా: 6/433).

కొంత మంది ముస్లిం ప్రజలు తమ తాత ముత్తాతల విధానాలకు అనుగుణంగా ఆచరిస్తూ, వారు పాటించే అధర్మ కార్యాలను పుణ్యాలుగా నమ్ముతున్నారు. మరియు అలాంటి కార్యాలను నెరవేర్చడం తమ కుటుంబ సాంప్రదాయ చిహ్నాలుగా భావిస్తున్నారు.

మరియు కొంత మంది ప్రజలు ప్రవక్త ముహమ్మద్(సల్లల్లాహు అలైహి వ సల్లం) గారిని అతిగా పొగుడ్తుంటారు. మితిమీరి వారి పేరున స్వకల్పిత కార్యకలాపాలు నిర్వహించి పుణ్యంగా భావిస్తారు. పైగా ఆయన గుణాలను దేవుని గుణాలతో సమానం చేసి కవితాగానాలు రచించి తమ సమావేశాలలో పాడుతుంటారు.

ఇంకా కొంత మంది ప్రజలు తమ **గురువులను మరియు ఇమాములను, లేక పీర్ సాహెబ్, ముర్షిద్ సాహెబ్ అంటూ వారిని మూర్ఖంగా నమ్ముతారు. వారు పాటించే అధర్మ కార్యాలను కూడా ధర్మంగానే భావించి, వాటిని తూచ తప్పకుండా అనుసరిస్తారు, వారి పేరున అనేకమైన అధర్మ కార్యకలాపాలు నిర్వహించి పుణ్యాలుగా భావిస్తారు.**

అలాంటి వారిని ప్రవక్త ముహమ్మద్(సల్లల్లాహు అలైహి వ సల్లం) ఇలా హెచ్చరించారు: **''ఎవరైనా ఈ ధర్మంలో లేని క్రొత్త విషయాన్ని ప్రవేశపెడితే అది త్రోసిపుచ్చదగినది.''** (బుఖారీ:2499, ముస్లిం:3242)

మరొక హదీసులో ఇలా తెలియజేశారు: **''ఎవరైనా మేము ఆదేశించని పని ఏదైనా చేస్తే అది త్రోసిపుచ్చదగినది''** (ముస్లిం:2343)